Andhra Jyothy Dt. 06/03/23

## మెట్రో రైల్ ఎండీ ఎన్‌వీఎస్ రెడ్డికి సోషల్ (ఇంపాక్ట్) సీఈఓ ఆఫ్ ది ఇయర్ అవార్డు

హైదరాబాద్ సిటీ, మార్చి 5 (ఆంధ్రజ్యోతి): పబ్లిక్ ప్రైవేట్ పార్ట్‌నర్‌షిప్ (పీపీపీ) విధానంలో ప్రపంచంలోనే అతిపెద్ద మెట్రో రైలు ప్రాజెక్టును వినూత్న రీతిలో అమలు చేసి నగర ప్రయాణంపై చూపిన ప్రభావానికి గుర్తింపుగా హైదరాబాద్ మెట్రో రైల్ ఎండీ ఎన్‌వీఎస్ రెడ్డికి సోషల్ (ఇంపాక్ట్) సీఈఓ ఆఫ్ ది ఇయర్ అవార్డు దక్కింది. ప్రముఖ పారిశ్రామికవేత్తలు, సీఈఓలు సభ్యులుగా ఉన్న సీఈఓ క్లబ్స్ ఆఫ్ ఇండియా.. బెంగళూరులో 'గో బియాండ్ 2023' రిట్రీట్ పేరుతో నిర్వహించిన కార్యక్రమంలో ప్రముఖ పారిశ్రామికవేత్త, హైరోకేర్ టెక్నాలజీస్ వ్యవస్థాపకుడు అరోకియాస్వామి వేలుమణి చేతుల మీదుగా ఎన్వీఎస్ రెడ్డి ఈ అవార్డు అందుకున్నారు. ఇదే వేదికపై ప్రగతి ప్రింటర్స్ సీఈఓ నరేంద్ర పరచూరి 'ఇండస్ట్రియలిస్ట్ ఆఫ్ ది ఇయర్ లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్' అవార్డు అందుకున్నారు.




సోషల్ (ఇంపాక్ట్) సీఈఓ ఆఫ్ ది ఇయర్ అవార్డు అందుకుంటున్న మెట్రో రైల్ ఎండీ ఎన్‌వీఎస్ రెడ్డి

Namasthe Telangana Dt 06/03/23

# మెట్రో ఎండీకి ప్రతిష్ఠాత్మక అవార్డు

### ఎన్వీఎస్ రెడ్డికి సోషల్ సీఈవో ఆఫ్ ది ఇయర్ పురస్కారం ప్రదానం

హైదరాబాద్ సిటీబ్యూరో, మార్చి 5 (నమస్తే తెలంగాణ): హైదరాబాద్ మెట్రో రైలు ఎండీ ఎన్వీఎస్ రెడ్డికి ప్రతిష్ఠాత్మక సోషల్ సీఈవో ఆఫ్ ది ఇయర్ అవార్డు దక్కింది. సీఈవో క్లబ్స్ ఆఫ్ ఇండియా దీనిని ప్రకటించింది. బెంగళూరులో ఆదివారం నిర్వహించిన 'గో బియాండ్ 2023' రీట్రీట్ కార్యక్రమంలో ప్రముఖ పారిశ్రామికవేత్త, థైరోకేర్ టెక్నాలజీస్ లిమిటెడ్ వ్యవస్థాపకుడు డాక్టర్ ఆరోగ్యస్వామి వేలుమణి చేతులమీదుగా ఎన్వీఎస్ రెడ్డి ఈ పురస్కారం అందుకున్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద మెట్రో రైలు ప్రాజెక్టును వినూత్న రీతిలో చేపట్టి హైదరాబాద్‌లో మెరుగైన ప్రయాణ సౌకర్యాన్ని ఎన్వీఎస్ రెడ్డి అందుబాటులోకి తెచ్చారు. సీఈవో క్లబ్స్ ఆఫ్ ఇండియా వివిధ రంగాల్లో దేశానికి ఆయన చేసిన సేవలను ప్రశంసించింది.



బెంగళూరులో సోషల్ సీఈవో ఆఫ్ ది ఇయర్ అవార్డును అందుకుంటున్న హైదరాబాద్ మెట్రో ఎండీ ఎన్వీఎస్ రెడ్డి